## 11

# 2 రాజులు:

# రాజ్యము యొక్క చివరి దినాలు

**చదువవలసిన అధ్యాయాలు:** 2-25.

**శీర్షిక**

అసలులో 1, 2 రాజుల గ్రంథాలు ఒకే గ్రంథం 1 రాజులు మొదటి మాటనుండి ఈ పేరు తీయబడింది (1 రాజులు మీద నోట్సు చూడు).

**పూర్వ చరిత్ర**

ఈ రచన 1 రాజుల కొనసాగింపైయుంది. గ్రంథం తెరవగానే, రాజ్యము యింకను విభాగింపబడినట్టుగనే కన్పిస్తుంది. క్రీ.పూ. 722లో అష్షూరుచేత నాశనం చేయబడేవరకు ఉత్తర దేశమైన ఇశ్రాయేలు క్షీణించుకొంటూ వచ్చింది. ఉత్తర దేశానికి మొత్తం మీద 19 మంది రాజులున్నారు, అందరు దుష్టులే.

అష్షూరీయులు ఉత్తర దేశాన్ని నాశనం చేసిన తరువాత, దక్షిణ దేశమైన యూదామీదికి వెళ్లారు. రాజైన హిజ్కియా, ప్రవక్తయైన యెషయా యొక్క ప్రయాసల ద్వారా, దేవుడు దక్షిణ దేశాన్ని ఉండనిచ్చాడు, అది యింకొక 150 సంవత్సరాలు కొనసాగింది. కడకు దక్షిణ రాజ్యం కూడా కూలిపోయింది. క్రీ.పూ. 586లో, అది బబులోనీయులచే జయింపబడింది. యూదాకు కూడా మొత్తం 19 మంది రాజులున్నారు. కొందరు, హిజ్కియా, యోషియాలవంటి మంచివారున్నారు. ఎక్కువమంది అటు దేవుని యిటు విగ్రహాలను ఆరాధించినవారైయుండిరి.

ప్రజలను దేవునివైపు పిలువ ప్రయత్నించిన ప్రవక్తల దృష్టినుండి, ప్రాథమికంగా చరిత్ర పుస్తకాలైన 1, 2 రాజులు వ్రాయబడ్డాయి. దేవుని ఏర్పాట్లకు, ఉద్దేశాలకు రాజుల యొక్క రాజకీయ సాధనలు సంబంధం లేనివన్నట్టు అలక్ష్యం చేయబడ్డాయి.

1, 2 రాజులు యిర్మీయా వ్రాసినట్టు యూదుల పారంపర్యం చెబుతోంది (1 రాజుల మీద నోట్సు చూడు).

**అవుట్‌లైన్**

I. విభాగ రాజ్యము కొనసాగింది.

   A. ఇశ్రాయేలులో (యోరాము) యెహోరాము అహజ్యాల పరిపాలన కొనసాగుతుంది. (1:1-8:15, 28, 29; 9:1-26, 30-37).

1. సుడిగాలిలో ఏలీయా కొనిపోబడ్డాడు.
2. ఎలీషా యొక్క అద్భుతాలు ఆరంభమయ్యాయి.

B. యూదాలో యెహోరాము, అహజ్యాల ఏలుబడి కొనసాగింది (8:16-29; 9:17, 18, 27-29).

C. ఇశ్రాయేలులో యెహూ యొక్క ఏలుబడి (10).

D. యూదాలో అతల్యా యోవాషు (యెహోయాషు)ల "ఏలుబడి" (11, 12).

E. యెహోయాహాజు, యెహోయాషు (యోవాషు) ఏలుబడి ఇశ్రాయేలులో (13:1-13; 14:8-16).

F. అమజ్యా, ఉజ్జియా (అజర్యా)ల ఏలుబడి యూదాలో (14:1-14, 17-22; 15:1-7).

G. ఇశ్రాయేలులో యరోబాము, జెకర్యా, షల్లూము, మెనహేము, పెకహ్యా, పెకహుల ఏలుబడి. (14:23-29; 15:8-31; 16:5నుండి చూడు); యోనా ప్రవచనం ప్రస్తావించబడింది (14:25).

H. యూదాలో యోతాము, ఆహాజుల ఏలుబడి (15:32-38; 16).
1. ఇశ్రాయేలులో హోషేయ ఏలుబడి.
2. అష్షూరీయుల చెర (17).

II. ఒంటరిగా యూదా దేశము.

A. హిజ్కియా ఏలుబడి (18-20); యెషయా (19:2నుండి.).

B. మనష్షే ఏలుబడి (21:1-18).

C. ఆమోను ఏలుబడి (21:19-26).

D. యోషీయా ఏలుబడి (22:1-23:30).

E. యెహోయహాజు ఏలుబడి (23:31-34).

F. యెహోయాకీము ఏలుబడి (23:35-24:5).

G. యెహోయాకీను ఏలుబడి (24:6-16).

H. సిద్కియా ఏలుబడి, యెరూషలేము నాశనం (24:17-25:21).

ముగింపు (25:22-30).

**2 రాజులనుండి పాఠాలు**

ఒక వ్యక్తి దేవునికి సమర్పించుకున్నవాడైతే, ఆ వ్యక్తి చాలా వ్యత్యాసాన్ని ప్రదర్శిస్తాడు. ఏలీయా, ఎలీషాలను చూడు.

జీవితంలో కుమిలిపోయి ఉంటే, మనకు లభించే ఆత్మ సంబంధమైన మూలాధారాలను చూచేలా దేవుడు మన కన్నులను తెరిచేలా మనం ప్రార్థించవలసి యుండవచ్చు (6:16, 17). దేవుడు "మనలో కార్యసాధకమగు తన శక్తి చొప్పున

మనము అడుగువాటన్నిటికంటెను ఊహించువాటన్నిటికంటెను అత్యధికంగా చేయ శక్తిగలవాడని” ఎఫెసీయులకు 3:20 సూచిస్తుంది.

దేవుడు మనలను అత్యధికంగా దీవించాడు. మనం మౌనంగా మిగిలిపోయి మంచి వార్తను పంచుకొనకపోతే అది ఎంతటి విపత్కరమైన సంగతి (7:9; రోమా 1:14, 15)!

భూమిమీదనున్న ప్రతి దేశానికి 2 రాజులలో సందేశముంది. ఒక దేశము దేవునినుండి తొలిగిపోతే, నాశనము తప్పదు. కొన్నిసార్లు అది ఆలస్యం చేయబడుతుంది. అయినా అది తప్పదు. దేవుడు ఏలుతున్నాడు, ఆయన వెక్కిరింపబడడు (గలతీయులకు 6:7).

మెస్సీయాను లోకములోనికి తెచ్చే దేవుని ఏర్పాటును సాతాను పాడుచేయ విసిగించే ప్రయత్నాలు కొనసాగిస్తునే ఉండేవాడు. దుష్టురాలైన అతల్యా దావీదు సంతాన తీగెను నశింపజేయాలని ప్రయత్నించింది. కాని దేవుని ఏర్పాట్లు నాశనం చేయబడవు (11:1–3).

---

## “గాని అతడు కుష్ఠ రోగి” (2 రాజులు 5:1-15)

మానవ స్వభావాన్ని బైబిలు అద్దంలో సూచిస్తుంది. దాని పేజీలలోగుండా నడిచిన రంగు రంగుల వ్యక్తిత్వాలలో, మన చుట్టునున్న ప్రజలను, మనలను మనము కూడా చూచుకోవచ్చు. నయమాను అనే కథలో అనేక చిత్రాలను మనం చూస్తాం – నయమాను రోగియై ఉంటాడు – బాగుపడగోరతాడు ఆ మందు అతనికి సరిపడలేదు. కడకు శాంతించి తనకిచ్చిన మందు తీసికొన్నట్టు కూడ మనమతని చూస్తాం.

I. వ్యాధి నిర్ణయం చేయబడింది (5:1).
   A. నయమానువైపు చూడు.
      1. చాల మంచి విషయాలు అతని గూర్చి చెప్పబడ్డాయి (1 వ.).
      2. “గాని అతడు కుష్ఠరోగి.” ఇది సంపూర్ణంగా చిత్రాన్నే మార్చివేస్తుంది! అతడు శక్తిగలవాడే గాని అతడు తన వ్యాధి నిర్ణయాన్ని మార్చలేకపోయాడు.
   B. సమాంతరము.
      1. నేడు అనేకమంది మంచి మనుష్యులున్నారు, వారిని గూర్చి అనేకమైన మంచి సంగతులు చెప్పబడవచ్చు.
      2. కాని … సువార్తకు ఎన్నడూ లోబడని పాపులు వారు *నశించిపోయారు.*
         ఎ. మనం ఎంత మంచివారమైనా, పాపులమే (రోమా 3:23; ప్రసంగి 7:20), పాపంలో నశించిపోయాం (రోమా 6:23). కేవలం మంచి వ్యక్తి అయినంత మాత్రాన అది ఎవనిని

రక్షించదు (అపొస్తలుల కార్యములు 10:2, 22).

బి. రక్షణ క్రీస్తులో మాత్రమే ఉంది (అపొస్తలుల కార్యములు 4:12); మనం "క్రీస్తులోనికి" బాప్తిస్మం పొందవలసియుంటుంది (రోమా 6:3; గలతీయులకు 3:27).

సి. తన సొంత జీవితంవలన ఎవడైనా రక్షింపబడాలని తలంచితే, స్వనీతియను దోషంలో నిలిచినవాడైయుంటాడు (సామెతలు 30:12; రోమా 10:3) మరియు అతడు తన సొంత ఆత్మసంబంధమైన స్థితిని చూడవలసియుంటుంది (యెషయా 64:6).

II. ఔషధ నిర్ణయము (5:2–13).

A. ఏమి చేయాలో నయమాను చెప్పబడ్డాడు.

1. నిరీక్షణా కిరణము (3 వ.).
2. తొలిగా అతడు చెడు స్థలానికి వెళ్లాడు. అధికారం కొరకు కొంచెం తంటాలుపడ్డాడు.
3. చివరికి, తాను ఎలా బాగుపడాలో హెచ్చరికలు పొందాడు (10 వ.). ఆదేశాలు సూక్ష్మంగాను, షరత్తులతో కూడినవిగాను ఉన్నాయి.
4. రోగికి ఔషధ నిర్ణయం అంగీకారంగా లేదు (11 వ.). నయమాను అహంబావాన్ని అది బాధించింది; అది ఎలా చేయబడుతుందో అతడు ముందుగానే నిర్ణయించుకొన్నాడు (11 వ.). దానికి మారైనదాన్ని అతడు సూచిస్తున్నాడు (12 వ.) కోపగించుకొని వెనుకకు మరలాడు!

B. అది అవివేకం, నేడు కొందరు అదే స్థితిలో ఉన్నారు.

1. వారికి పాపపు కుష్ఠ ఉంది, కాని నిరీక్షణా కిరణం లేదు (యోహాను 8:32)!
2. ఒకవేళ తప్పు చోటికి వెళ్లారు. "నీ ఆలోచన ఏమి?" అని మనుష్యులను అడుగుతున్నారు (సామెతలు 14:12). దేవుని వాక్యం మాత్రమే జవాబు కలిగియుంది (యోహాను 17:17).
3. ఆదేశాలు జారీ చేయబడ్డాయి (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38). ఔషధ నిర్ణయము సరళమయింది, షరత్తులతో కూడింది.
4. దేవుని ఔషధ నిర్ణయం అనేకులకు నచ్చడం లేదు. "ఇదిగో, నేను ఉపదేశం చేశాను"! వారు యితరమైనవాటిని (ట్రై) ప్రయత్నిస్తారు. కొందరు కోపం తెచ్చుకుంటారు (గలతీయులకు

4:16).

III. స్వస్థపడు (5:14).

A. మన కథలో మలుపు తిరుగుడు ఉంది.

1. నయమాను స్నేహితుడు ఒక ప్రశ్న అడుగుతాడు (5:13).
2. నయమాను ఔషధ నిర్ణయాన్ని స్వీకరిస్తాడు. ప్రవక్త ఎలా చెప్పాడో అతడు అలాగే చేయాలి (14ఎ వ.).
3. తత్ఫలితంగా అతడు బాగుపడ్డాడు – తాను నిరీక్షించిన దానిని మించి స్వస్థత కలిగింది (14బి వ.)!

B. నమ్మిక విధేయతలనేవి ఎల్లప్పుడు మలుపు తిరుగుడులైయుంటాయి.

1. మనం సంపూర్ణంగా లోబడాలి (మత్తయి 7:21–23).
2. మనం అలా చేసినట్టయితే, ఊహకు మించి అద్భుతంగా మనం బాగుపడతాం (రోమా 6:3–11; ఎఫెసీయులకు 3:20)!

ముగింపు మరియు ఆహ్వానం

గొప్ప వైద్యునియందు నమ్మికయుంచు! ఆయనకు లోబడు!